cell :9866334565?
PLAN TODAY
BUILD TOMORROW
PMR BUILDING PLANNER
House Planning | Building Permission | HMDA & DTCP Layout Permission
Estimation | Home Loans | Valuations | Construction Drawings
HOUSE PLANNING BUILDING PERMISSION HMDA & DTCP LAYOUT PERMISSION ESTIMATION HOME LOANS CONSTRUCTION DRAWINGS
Smart Plans... Stronger Structures... Better Tomorrow...

TGTEL/25/A31

# నేటి దిక్సూచి
తెలుగు దిన పత్రిక

నేటి దిక్సూచి
తెలుగు దినపత్రిక
రిపోర్టర్స్ కావలెను
నూతనంగా వెలువడుతున్న నేటి దిక్సూచి తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్టాలలో క్రింద తెలుపబడిన కాటగేరిరిలో విలేకరులు కావలెను.
• జిల్లా బ్యూరో లు
• జిల్లా ఇంచార్జి లు
• నియోజకవర్గ రిపోర్టర్లు
• మండల రిపోర్టర్లు
ఆసక్తి గలవారు క్రింది నంబరను సంప్రదించండి
Call : 9100900931

ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :167 ఎడిటర్ పి. అలివేలు పేజిలు : 04, వెల. 2రూ/ శనివారం- 18 - జూలై- 2026

### ప్రధాని, సీఎంల తొలగింపు బిల్లుపై

# JPC కీలక నిర్ణయం

## ముసాయిదా నివేదిక ఆమోదం వాయిదా

- ఈ అంశంపై మరింత చర్చ అవసరమన్న జేపీసీ ఛైర్‌పర్సన్ అపరాజితా సారంగి
- అసమ్మతి లేఖలను వెనక్కి తీసుకున్న పలు పార్టీ నేతలు



ఢిల్లీ : తీవ్రమైన ఆరోపణలతో వరుసగా 30 రోజులు జైలులో ఉన్న ప్రధాని, కేంద్రమంత్రులు, సీఎంలను పదవి నుంచి తొలగించే బిల్లుపై నివేదిక ఆమోదాన్ని సంయుక్త పార్లమెంటరీ సంఘం జేపీసీ వాయిదా వేసింది. ఈ అంశంపై మరింత చర్చ అవసరమని కమిటీ సభ్యులు భావించినట్లు జేపీసీ ఛైర్‌పర్సన్ అపరాజితా సారంగి తెలిపారు. 130వ సవరణ బిల్లుపై ఏర్పాటైన జేపీసీ ఇటీవల సభ్యులకు పంపిణీ చేసిన తన ముసాయిదా నివేదికలో ఐదు సిఫారసులు చేసింది. శుక్రవారం ఒక్కో సిఫారసుపై కమిటీ విడివిడిగా ఓటింగ్ నిర్వహిస్తున్న మిగతా..2లో

### అర్థరహిత ఉచిత హామీలు ఇచ్చే పార్టీల గుర్తింపు రద్దు చేయాలి'


2

- లిస్టింగ్ చేయాలంటూ సుప్రీంను కోరిన పిటిషనర్
- ఉచితాలపై దాఖలైన పిల్‌ను త్వరగా విచారించాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి
- 2022లోనే కేంద్రం, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసిన ధర్మాసనం

### ఆధునిక హంగులతో ముస్తాబైన

# మంగళగిరి రైల్వే స్టేషన్...

## వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని మోదీ

- అమృత్ భారత్ పథకం కింద రూ.12.56 కోట్లతో అభివృద్ధి పనులు
- ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రి లోకేశ్
- దేశవ్యాప్తంగా రూ.5,470 కోట్ల విలువైన రైల్, రోడ్డు ప్రాజెక్టులకు శ్రీకారం


2లో..

- 75 రైల్వే స్టేషన్ల ఆధునీకరణతో పాటు కొత్త రైలు మార్గాలు, రైళ్ల ప్రారంభం

### ప్రభుత్వోద్యోగులకు మహా భరోసా న్యూ హెల్త్ స్కీమ్


2

- 8 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు ఉపయుక్తం సీజీహెచ్‌ఎస్ ప్యాకేజీల కింద 1,816 రకాల చికిత్సలు
- పథకాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్

హైదరాబాద్: మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, విద్య, సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. పేదలకు అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని దేశంలోనే తొలిసారిగా ఉమ్మడి ఏపీలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యుల కోసం జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్‌ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అమలు చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో,

### తెలంగాణ కేబినెట్ భేటీ ప్రారంభం

# పలు కీలక అంశాలపై చర్చ

- సచివాలయంలో సీఎం రేవంత్ అధ్యక్షతన కేబినెట్ భేటీ ప్రారంభం
- పలు ప్రాజెక్టులకు సవరించిన అంచనాలపై చర్చిస్తున్న మంత్రివర్గం
- పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల గురించి మంత్రివర్గంలో ప్రధానంగా చర్చ


మిగతాది 2లో

హైదరాబాద్: సచివాలయంలో మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల రెండు ప్యాకేజీలకు సవరించిన అంచనాలపై కేబినెట్ ప్రధానంగా చర్చిస్తోంది. పలు ప్రాజెక్టులకు సవరించిన అంచనాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. మెట్రో విస్తరణ విషయంలో కేంద్ర వైఖరి, బుల్లెట్ రైళ్ల అలైన్‌మెంట్ల అంశంపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. పలు కీలక అంశాలపై చర్చించే అవకాశం : మరికొన్ని సాగునీటి ప్రాజెక్టులసవరించిన అంచనాలు, భూసేకరణపైనా కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రాజెక్టుల సవరించిన అంచనాలకు సంబంధించిన అంశాలపై అజండాలో రావడం లేదని గత కేబినెట్ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ఇవాళ్టి భేటీలో వాటికి ప్రాధాన్యమివ్వనున్నట్లు తెలుస్తోంది. ధరణి పోర్టల్ ద్వారా జరిగిన అక్రమాలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేసే అంశంపైనా కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది. పలు జిల్లాల్లో యజమానాలకు సమాచారం లేకుండానే భూములు చేతులు మారినట్లు అసైన్డ్ భూములు బదలాయించినట్లు గుర్తించారు.

### బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు షరతులతో

# హైకోర్టు గ్రీన్ సిగ్నల్



2లో..

- ★ రేపటి బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు హైకోర్టు అనుమతి
- ★ శనివారం సరూర్‌నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ
- ★ పోలీసులు అనుమతి నిరాకరించడంతో కోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్
- ★ శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా నిర్వహించుకోవాలని స్పష్టమైన షరతులు
- ★ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్న కేటీఆర్

ఢిల్లీ : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శనివారం హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన 'యువ సంగ్రామ

# తిరుమల గిరులకు పోటెత్తిన భక్తులు



- శ్రీవారి సర్వదర్శనానికి 30 గంటల సమయం
- క్యూ కాంప్లెక్స్‌లు నిండి బయట వరకు చేరిన లైన్లు
- గురువారం శ్రీవారిని దర్శించుకున్న 63 వేల మంది భక్తులు
- రూ. 5.31 కోట్లుగా నమోదైన హుండీ ఆదాయం

అమరావతి : కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తిరుమల గిరులకు పోటెత్తారు. వారాంతానికి ముందే భక్తుల తాకిడి అనూహ్యంగా పెరగడంతో తిరుమల కొండ కిటకిటలాడుతోంది. దీంతో శ్రీవారి సర్వదర్శనానికి సుమారు 24 నుంచి 30 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. మిగతా..2లో

# తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ వేగవంతం




- రాష్ట్రవ్యాప్తంగా 60 శాతం డిజిటలైజేషన్ పూర్తయినట్టు వెల్లడి
- గ్రామీణ ప్రాంతాల్లో 80, పట్టణాల్లో 45 శాతం పురోగతి
- సంగారెడ్డి జిల్లాలో క్షేత్రస్థాయిలో సమీక్షించిన ఎన్నికల కమిషనర్
- గడువు పొడిగింపును దృష్టిలో ఉంచుకోవాలని అధికారులకు ఆదేశం

హైదరాబాద్ : తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఇప్పటివరకు 60 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాల్లో 80 శాతం పూర్తి కాగా, పట్టణ ప్రాంతాల్లో 45 శాతం మేర పురోగతి సాధించిందని ఆయన తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని సుల్తాన్‌పూర్, ఐలాపూర్, పటాన్‌చెరు ప్రాంతాల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) నిర్వహిస్తున్న ప్రత్యేక సవరణ క్యాంపులను మిగతా..2లో

### అమరావతిలో రోడ్లు, బిల్డింగ్‌లు పూర్తయ్యేలోపు టూరిజం ప్రాజెక్ట్స్ రెడీ కావాలి


2

- అమ్యూజ్‌మెంట్ పార్క్, ఎకో టూరిజం పార్కులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయనున్న ప్రభుత్వం
- అమరావతిలో రోడ్లు, భవనాలు పూర్తయ్యేలోపు టూరిజం ప్రాజెక్టులు పూర్తి కావాలన్న నారాయణ
- పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని ఆదేశం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని కేవలం పరిపాలనా నగరంగానే కాకుండా, అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కసరత్తులు

### మోదీ ముందు చూపుతో రైల్వే అభివృద్ధిలో

# విప్లవాత్మక మార్పులు

- భారతదేశ అభివృద్ధిలో రైల్వే శాఖది కీలక పాత్ర
- మోదీ నాయకత్వంలో వందేభారత్, బుల్లెట్ రైళ్లు, కవచ్ సాంకేతికత
- మంగళగిరి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి లోకేశ్



అమరావతి : అమరావతిని గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేయటం అందరి లక్ష్యం కావాలని మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. ఇప్పుడు అభివృద్ధి చెందిన హైదరాబాద్‌ను చూస్తుంటే అసూయ కలుగుతోందన్నారు. ఆ అసూయే కసిని పెంచి రాష్ట్రాన్ని దక్షిణ భారత దేశంలో నెంబర్-1 స్థానంలో నిలబెట్టాలనే తపన పెంచిందని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కార్ సహకారంతో లక్ష్య సాధనకు కలిసి కట్టుగా పని చేద్దామని లోకేశ్ పిలుపునిచ్చారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏబీఎస్ఎస్) కింద సరికొత్త హంగులతో గుంటూరు జిల్లా మంగళగిరి రైల్వేస్టేషన్‌ను పునర్వ్యవస్థీకరించారు. రూ.12.56 కోట్ల భారీ వ్యయంతో ఆధునికీకరణ చేశారు. నేడు (శుక్రవారం) ఈ స్టేషన్‌ను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మిగతా..2లో

### అర్హులందరికీ రుణాలు - 5 లక్షల మందితో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసేలా చర్యలు




- అర్హులైన అందరికీ రుణాలు అందించడమే రుణమేళా ఉద్దేశం
- ఒకప్పుడు బ్యాంకు రుణం కష్టమైన పని -ఇప్పుడు బ్యాంకులే ప్రజల వద్దకు వెళ్లి రుణాలు ఇస్తున్నాయి
- పల్నాడు జిల్లా రుణ మేళా కార్యక్రమంలో చంద్రబాబు

అమరావతి: : బ్యాంకులు రుణాలిచ్చే సంస్థలే కాదు, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రైతు భవిష్యత్తు మార్చడానికి, యువకుడి ఆశయానికి, మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## అమరావతిలో రోడ్లు, బిల్డింగ్‌లు పూర్తయ్యేలోపు టూరిజం ప్రాజెక్ట్స్ రెడీ కావాలి

ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా కృష్ణా నదీ తీరాన 'రివర్ ఫ్రంట్ టూరిజం' అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులతో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ శుక్రవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ భేటీలో ఏడీసీఎల్ చైర్‌పర్సన్ లక్ష్మీ పార్థసారథితో పాటు పలువురు కీలక అధికారులు పాల్గొన్నారు.

**ఈ సమీక్షా సమావేశం ముఖ్యాంశాలు:**

పీపీపీ విధానంలో పార్కుల అభివృద్ధి: అమరావతిలో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించేలా భారీ 'అమ్యూజ్‌మెంట్ పార్క్', పర్యావరణాన్ని ప్రతిబింబించేలా 'ఎకో టూరిజం పార్కు'లను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో అభివృద్ధి చేయాలని ఏడీసీఎల్ నిర్ణయించింది. మంత్రి నారాయణ డెడ్‌లైన్: రాజధాని పరిధిలో ప్రధాన రహదారులు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలు ఒక కొలిక్కి వచ్చే సమయానికే.. సమాంతరంగా ఈ పర్యాటక ప్రాజెక్టులన్నీ కూడా పూర్తి కావాలని అధికారులను మంత్రి ఆదేశించారు. సీఎం చంద్రబాబు విజన్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మార్గదర్శకాలు, సూచనలకు అనుగుణంగా.. దేశ విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా ప్రాజెక్ట్ డిజైన్లు ఉండాలని, పనుల్లో వేగం పెంచాలని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు, పర్యాటకులకు అనుకూలంగా ఉండేలా ఇప్పటికే టూరిజం ప్రాజెక్టుల కోసం భూములు తీసుకున్న ఇతర ప్రైవేట్ సంస్థలు కూడా కాలయాపన చేయకుండా తక్షణమే తమ నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. తాజా సమీక్షతో అమరావతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులకు మరింత ఊపు రానుంది.

## తెలంగాణ కేబినెట్ భేటీ ప్రారంభం - పలు కీలక అంశాలపై చర్చ

వాటిపై విచారణ జరిపే అంశం చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. ఎల్‌నినో ప్రభావం, రైతుల ఎదుర్కొంటున్న పరిస్థితులు, వ్యవసాయ శాఖ సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అమలు, అన్నదాతలకు అవగాహన కల్పించే విషయాలపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది. హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో ఎల్ఐజీ పథకానికి పేరు, లోగో, ఫ్లాట్ల డిజైన్లపై చర్చించనున్నట్లు తెలుస్తోంది

## బీఆర్ఎస్ 'యువ సంగ్రామ సభ'కు షరతులతో హైకోర్టు గ్రీన్ సిగ్నల్

సభ'కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. సరూర్‌నగర్ స్టేడియంలో జరగనున్న ఈ సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, బీఆర్ఎస్ శుక్రవారం హైకోర్టును ఆశ్రయించింది. లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సభ నిర్వహించాలని స్పష్టం చేస్తూ అనుమతించింది. ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ సభను నిర్వహిస్తోంది. ముఖ్యంగా ప్రియాంక గాంధీ ప్రకటించిన 'యూత్ డిక్లరేషన్' అమలు, నిరుద్యోగ సమస్య, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జాప్యం వంటి అంశాలను ఈ సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించనున్నారు. కోర్టులో విచారణ సందర్భంగా, ఇంటెలిజెన్స్ నివేదికల ప్రకారం శాంతిభద్రతల సమస్యలు తలెత్తవచ్చని, పార్కింగ్ సౌకర్యం కూడా సరిగా లేదని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం, 17 రోజుల క్రితమే దరఖాస్తు చేసుకున్నా ఎందుకు నిర్ణయం తీసుకోలేదని అధికారులను ప్రశ్నించింది. చివరికు, రోడ్లను దిగ్బంధించడం లేదా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడకుండా సభను శాంతియుతంగా నిర్వహించాలని బీఆర్ఎస్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## అర్థరహిత ఉచిత హామీలు ఇచ్చే పార్టీల గుర్తింపు రద్దు చేయాలి'

ఢిల్లీ : ఎన్నికలకు ముందు ఓటర్లను ఆకర్షించేందుకు రాజకీయ పార్టీలు ప్రకటించే 'ఉచిత పథకాల' అంశం మరోసారి సుప్రీంకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. ప్రజాధనంతో అర్థరహితంగా ఇచ్చే ఉచిత హామీలు లేదా పంపిణీ చేసే రాజకీయ పార్టీల గుర్తును స్వాధీనం చేసుకోవాలని, అవసరమైతే వాటి రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) త్వరగా విచారణకు తీసుకోవాలని సుప్రీంకోర్టును కోరారు. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జయమాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహన్‌లతో కూడిన ధర్మాసనం ముందు ఈ అంశాన్ని న్యాయవాది, పిటిషనర్ అశ్విని ఉపాధ్యాయ్ ప్రస్తావించారు. ఈ పిటిషన్‌పై ఇప్పటికే 2022లో కేంద్ర ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో ఫిబ్రవరి 5న కూడా అత్యవసర విచారణ కోసం ఈ అంశాన్ని ప్రస్తావించామని, మార్చిలో విచారణకు అంగీకరించినప్పటికీ ఇంకా జాబితాలోకి రాలేదని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. అయితే దీనిపై స్పందించిన ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, ప్రస్తుతం కోర్టులో భారీ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఈ అంశం కొంతకాలం వేచి ఉండాలని వ్యాఖ్యానించారు. దీంతో విచారణకు వెంటనే తేదీ ఖరారు కాలేదు. దీనికి స్పందించిన అశ్విని ఉపాధ్యాయ్, ఈ సమస్య దేశవ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకుందని, దీనిపై అధ్యయనం చేసేందుకు ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇరుపక్షాలు కూడా దీనికి అంగీకరించాయని ఆయన ధర్మాసనానికి వివరించారు. సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కూడా ఈ పిటిషన్‌పై త్వరిత విచారణ జరగాలని అభిప్రాయపడ్డారు.

### 2022లోనే నోటీసులు

ఇదే అంశంపై 2022 జనవరి 25న అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ నేతృత్వంలోని ధర్మాసనం కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచిత హామీలు దేశ ఆర్థిక, ప్రజాస్వామ్య వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతున్నాయో వివరించాలని కోరింది. ఆ సమయంలో ధర్మాసనం ఈ అంశాన్ని "తీవ్రమైన సమస్య"గా అభివర్ణించింది. కొన్ని రాష్ట్రాల్లో ఉచిత పథకాల కోసం కేటాయిస్తున్న నిధులు సాధారణ బడ్జెట్ కంటే ఎక్కువగా మారుతున్నాయని కూడా వ్యాఖ్యానించింది.

### పిటిషన్‌లో ఏముంది?

ఎన్నికల సమయంలో ప్రజాధనంతో సంబంధం లేని ఉచిత వస్తువులు, సేవలను ప్రకటించడం ద్వారా రాజకీయ పార్టీలు ఓటర్లను ప్రభావితం చేస్తున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల స్ఫూర్తికి విరుద్ధమని, ఎన్నికల ప్రక్రియ పవిత్రతను దెబ్బతీస్తుందని పిటిషనర్ వాదించారు. అందుకే ఎన్నికల ముందు ఇలాంటి ఉచితాలను ప్రకటించే లేదా పంపిణీ చేసే పార్టీల ఎన్నికల గుర్తును రద్దు చేయాలని, అవసరమైతే పార్టీ రిజిస్ట్రేషన్‌ను కూడా రద్దు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరారు. ప్రత్యామ్నాయంగా, ఈ అంశంపై స్పష్టమైన చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కూడా పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. 1968లో రూపొందించిన 'ఎన్నికల చిహ్నాల (రిజర్వేషన్ అండ్ అలాట్‌మెంట్) ఆర్డర్'లో సవరణలు చేయాలని కూడా పిటిషన్ లో పేర్కొన్నారు. ఎన్నికల ముందు ప్రజాధనంతో ఉచితాలు ప్రకటించకూడదనే నిబంధనను రాజకీయ పార్టీల గుర్తింపుకు సంబంధించిన అర్హతల్లో చేర్చాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని పిటిషనర్ విజ్ఞప్తి చేశారు.

## తిరుమల శ్రీవారి దర్శనానికి 30 గంటల నిరీక్షణ.. గోగర్భం డ్యామ్ వరకు భక్తుల బారులు

భక్తుల రద్దీ కారణంగా వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు పూర్తిగా నిండిపోయాయి. దీంతో క్యూ లైన్లు బయట వరకు బారులు తీరాయి. గోగర్భం డ్యామ్ సర్కిల్ సమీపంలోని ఆక్టోపస్ భవనం వరకు భక్తులు శ్రీవారి దర్శనం కోసం క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా, యాత్రికులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. నిన్న గురువారం (జూలై 16) ఒక్కరోజే 63,556 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 35,900 మంది తలనీలాలు సమర్పించారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం రూ. 5.31 కోట్లుగా నమోదైంది. టీటీడీ అధికారులు 4.12 లక్షల లడ్డూలను విక్రయించగా, 2.55 లక్షల మందికి అన్నప్రసాదాన్ని అందించారు. అలాగే, 4,051 మంది భక్తులకు వైద్య సేవలు అందించినట్లు టీటీడీ తెలిపింది.

## తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ వేగవంతం




జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సవరణ ప్రక్రియ జరుగుతున్న తీరును బీఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. శిబిరాల వద్ద ఉన్న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ మాట్లాడారు. వారికి పార్టీలు తరఫున గుర్తింపు కార్డులు జారీ అయ్యాయా అన్న అంశంపై ఆరా తీశారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు, బీఎల్ఓల సమన్వయంతో ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. పొడిగించిన గడువును దృష్టిలో ఉంచుకుని సవరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలు అందుబాటులో లేని పక్షంలో, వాటిని వెంటనే సూపర్ వైజర్ల నుంచి సేకరించాలని ఆయన ఆదేశించారు.

## మోదీ ముందు చూపుతో రైల్వే అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు

మొదటి పేజి తరువాయి



రైల్వే అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు : భారతదేశ అభివృద్ధిలో రైల్వే శాఖది కీలక పాత్ర అని మంత్రి లోకేశ్ తెలిపారు. మోదీ ముందు చూపుతో రైల్వే అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. అమృత్ భారత్ స్టేషన్ల కింద ఆధునీకరించిన మంగళగిరి రైల్వే స్టేషన్ గడచిన 2 ఏళ్లలో చేసిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు తొలి అడుగు మాత్రమేనన్నారు. రాష్ట్ర ఆదాయం రూపాయి ఉంటే ఖర్చు రూ.1.40 ఉంటోందని తెలిపారు. ఆర్థిక లోటు వేధిస్తున్నా అభివృద్ధి-సంక్షేమం జోడెద్దుల్లా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. పెట్టుబడులు సాధన ద్వారా మన రాష్ట్ర యువతకు ఉపాధి కల్పించడంతో పాటు పొరుగు రాష్ట్రాల యువత మన రాష్ట్రం వైపు చూసేలా చేస్తామని లోకేశ్ వెల్లడించారు. "గతంలో రైళ్లు ఆలస్యం అయ్యేవి. రైళ్లు, స్టేషన్లు శుభ్రంగా ఉండేవి కావు. మోదీ నాయకత్వంలో వందేభారత్, బుల్లెట్ రైళ్లు, కవచ్ సాంకేతికత. ప్రధాని మోదీ నేతృత్వంలో వందశాతం ఎలక్ట్రిఫికేషన్, రైల్వే విప్లవం వచ్చింది. దేశం అభివృద్ధి చెందాలంటే రైల్వే అభివృద్ధి జరగాలి. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా హైడ్రోజన్ రైలు రీసర్చ్ జరుగుతోంది. వేలాది కిలోమీటర్ల మేర కొత్త రైల్వేలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. మంగళగిరిలో రైళ్లు ఎక్కువగా ఆగేలా చూడాలి. రైల్వేస్టేషన్ ఎకనమిక్ యాక్టివిటీగా మారాలి. అమరావతికి ఎయిర్, రోడ్, రైల్ కనెక్టివిటీ కీలకం. అమరావతిలో ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ నెట్‌వర్క్ ఏర్పాటు దిశగా చర్యలు. సీఎం, డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో వేగంగా అమరావతి పనులు. అమరావతిని గ్లోబల్ సిటీగా తయారు చేయడం లక్ష్యం." - నారా లోకేశ్, విద్య, ఐటీ శాఖల మంత్రి సెల్ఫీ పాపది, సర్‌ప్రైజ్ లోకేశ్‌ది : మంగళగిరి రైల్వేస్టేషన్ ప్రోగ్రామ్‌లో డ్యాన్స్ పర్ఫార్మెన్స్ కోసం రెడీ అయిన ఓ చిన్నారి, ముచ్చటగా సెల్ఫీ తీసుకుందామని ఫోన్ పైకెత్తింది. అంతే బ్యాక్‌గ్రౌండ్‌లోకి సైలెంట్‌గా అనుకోని అతిథిలా ఎంట్రీ ఇచ్చారు ఐటీ మంత్రి నారా లోకేశ్. ఆ పాప క్యూట్ కుతూహలాన్ని చూసి ముచ్చటపడ్డ లోకేశ్, తానే స్వయంగా వెళ్లి ఆమె కెమెరా ఫ్రేమ్‌లో నిలబడ్డారు. ఫోన్ స్క్రీన్ వైపు చూసి ఒక్కసారిగా షాకైన ఆ చిన్నారి, పక్కన ఉన్నది మంత్రి లోకేశ్ అని తెలిసి ఆనందంతో ఉబ్బితబ్బిబ్బైపోయింది.

## అర్హులందరికీ రుణాలు - 5 లక్షల మందితో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసేలా చర్యలు

మొదటి పేజి తరువాయి

మహిళా సాధికారతకు ఈ రుణాలు ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే క్రెడిట్ అవుట్‌రీచ్ ద్వారా మరిన్ని ప్రయోజనాలు చేకూరతాయని స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో నేడు జరిగిన భారీ రుణ మేళా కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పాల్గొన్నారు. స్థానిక కోడెల శివప్రసాదరావు క్రీడా ప్రాంగణంలో జరిగే సభలో పాల్గొని రూ. 3,216 కోట్ల రుణాలను రైతులు, మహిళలు, నిరుద్యోగ యువతకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "పల్నాడు పౌరుషానికి శక్తిమంతమైన ఆయుధమిస్తున్నాం. పారిశ్రామికవేత్తలుగా మారడానికి పల్నాడు చిరునామా కావాలి. ఏ అభివృద్ధి కార్యక్రమం తెచ్చినా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి. క్రెడిట్ అవుట్‌రీచ్ కార్యక్రమం నిర్వహిస్తున్న అందరికీ అభినందనలు. రైతులు, విద్యార్థులు ఇలా అర్హులైన అందరికీ రుణం అందించడమే లక్ష్యం. ప్రజల వద్దకే బ్యాంకులు వెళ్లి రుణాలు అందించడం గర్వకారణం. ఈ ఏడాది 5 లక్షల మందితో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసేలా చర్యలు. బ్యాంకింగ్‌లో నిర్మలా సీతారామన్ చాలా సంస్కరణలు తీసుకొచ్చారు. నష్టాల్లో ఉన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి సమర్థ బ్యాంకింగ్ వ్యవస్థకు దోహదం చేశారు. డిజిటల్ బ్యాంకింగ్ విప్లవం తీసుకొచ్చారు. జనధన్ యోజన ద్వారా కోట్లాదిమందికి బ్యాంకు ఖాతాలిచ్చారు. జీఎస్టీ శ్లాబ్‌లు ఎక్కువ ఉండేవి చాలామంది నష్టపోయారు. రైతులు, పేదలకు న్యాయం జరిగేలా జీఎస్టీ శ్లాబులు మార్చారు. క్రియేటివ్‌గా ఆలోచించే సమర్థ మంత్రిగా నిర్మలను చూశాం. వికసిత్ భారత్ 2047కు అనుగుణంగా చాలా సంస్కరణలు నిర్మల తీసుకొచ్చారు. రాబోయే రోజుల్లో 6 జిల్లాల్లో సమావేశాలు పెడదామంటే నిర్మల అంగీకరించారు. త్వరలోనే 3 నెలల ఒకటి, క్రెడిట్ అవుట్‌రీచ్ వంటి కార్యక్రమాలు. ఈ సమావేశాలకు నిర్మలా సీతారామన్ వస్తారని ఆమెను కోరుతున్నా. రెండేళ్లకు మునుపు రాష్ట్రంలో అంతా చీకటి, విధ్వంసం. ఎప్పుడూ చూడని ఆర్థిక సంక్షోభాన్ని చూశాం. ఎక్కడ చూసినా సమస్యల సుడిగుండమే. రాష్ట్రాన్ని మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తామని చెప్పాం. మళ్లీ బయటపడ్డామంటే కేంద్ర సహకారమే" అని సీఎం చంద్రబాబు తెలిపారు. "2027 మార్చిలోపు పోలవరం పూర్తిచేసి మొదటి ఫేజ్‌ను జాతికి అంకితం చేస్తాం. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా




మారుస్తాం. ప్రపంచానికి గ్లోబల్ హబ్‌గా రాయలసీమ హార్టికల్చర్ తయారవుతుంది. యుద్ధాలు జరుగుతున్నాయి, మరోవైపు వాతావరణ పరిస్థితులు తారుమారయ్యాయి. వర్షాలు కురవట్లేదు, పడినా కుంభవృష్టి, అనావృష్టితో బాధపడుతున్నాం. వర్షాల తక్కువై గోదావరికి నీళ్లు రావడం కూడా తగ్గిపోయే పరిస్థితి. దేశానికి ప్రధాని మోదీ, సమర్థ నాయకుడు. ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు నరేంద్రమోదీ."

## ఆధునిక హంగులతో ముస్తాబైన మంగళగిరి రైల్వే స్టేషన్...

మొదటి పేజి తరువాయి




ఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాలో ఉన్న చారిత్రక మంగళగిరి పట్టణానికి రైల్వే పరంగా కొత్త శోభ వచ్చింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'అమృత్ భారత్ స్టేషన్ పథకం' కింద రూ.12.56 కోట్ల వ్యయంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మంగళగిరి రైల్వే స్టేషన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. గుంటూరు డివిజన్ పరిధిలోని ఈ స్టేషన్‌లో ప్రయాణికులకు ప్రపంచస్థాయి అనుభూతిని అందించడమే లక్ష్యంగా అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. ఆధునికీకరణలో భాగంగా స్టేషన్ ముఖద్వారాన్ని ఆకర్షణీయంగా మార్చడంతో పాటు, ప్రయాణికుల కోసం మెరుగైన వెయిటింగ్ హాల్స్ నిర్మించారు. ప్రయాణికులకు సులభంగా రాకపోకలు సాగించేందుకు వీలుగా యాక్సెసిబిలిటీ ఫీచర్లను మెరుగుపరిచారు. ముఖ్యంగా, దివ్యాంగులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణించేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం గమనార్హం. ఈ ఆధునిక సౌకర్యాలు ప్రయాణ అనుభవాన్ని మరింత సౌకర్యవంతంగా, సురక్షితంగా మారుస్తాయని అధికారులు తెలిపారు. దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, సమగ్ర సౌకర్యాలతో ఈ స్టేషన్‌ను తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా రైలు, రోడ్డు కనెక్టివిటీని బలోపేతం చేసే బృహత్తర ప్రణాళికలో భాగం. ప్రధాని మోదీ ఒకే రోజు రూ.5,470 కోట్లకు పైగా విలువైన పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు, మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా, రూ.1,570 కోట్ల వ్యయంతో ఆధునీకరించిన 75 రైల్వే స్టేషన్లను జాతికి అంకితం చేశారు. 'వారసత్వం, అభివృద్ధి' (విరాసత్ భీ, వికాస్ భీ) స్ఫూర్తితో స్థానిక సంస్కృతి, చారిత్రక నేపథ్యం ఉట్టిపడేలా ఈ స్టేషన్లను తీర్చిదిద్దారు. మంగళగిరి స్టేషన్‌తో పాటు, పంజాబ్‌లోని జలంధర్ కంటోన్మెంట్ వంటి అనేక స్టేషన్లు ఈ జాబితాలో ఉన్నాయి. రైల్వే ప్రాజెక్టులతో పాటు పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు రూ.830 కోట్లతో నిర్మించిన దౌలత్‌పూర్ చౌక్-కటోలి కొత్త రైలు మార్గాన్ని కూడా ప్రధాని ప్రారంభించారు. దీంతో పాటు కటోలి-అంబాలా, అమృత్‌సర్-వారణాసి మధ్య కొత్త రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. ఈ మార్గాలు శ్రీ ఆనంద్‌పూర్ సాహిబ్, మా చింతపూర్ణి ఆలయం వంటి పుణ్యక్షేత్రాలకు ప్రయాణాన్ని సులభతరం చేస్తాయి. పంజాబ్‌లో రూ.3,070 కోట్లకు పైగా విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు కూడా శ్రీకారం చుట్టారు. దేశ ఆర్థిక ప్రగతిని వేగవంతం చేయడం, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యమని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఈ కార్యక్రమానికి ముందు ప్రధాని దేరా సచ్‌ఖండ్ అధిపతి సంత్ నిరంజన్ దాస్‌తో సమావేశమై ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.

## ప్రధాని, సీఎంల తొలగింపు బిల్లుపై JPC కీలక నిర్ణయం- ముసాయిదా నివేదిక ఆమోదం వాయిదా

మొదటి పేజి తరువాయి

సమయంలో మరిన్ని సంప్రదింపులు, సభ్యుల మధ్య చర్చ అవసరమని నిర్ణయించారు. ముసాయిదా ఆమోదాన్ని వాయిదా వేయాలని నిర్ణయించడంతో మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎన్ సీపీ శరద్ పవార్ పార్టీ ఎంపీ సుప్రియా సూలే తాము సమర్పించిన అసమ్మతి లేఖలను వెనక్కి తీసుకున్నారు. సంబంధిత వర్గాలతో మరిన్ని సంప్రదింపులు అవసరమని సంయుక్త పార్లమెంటరీ సంఘం ఏకగ్రీవంగా అభిప్రాయపడిందని సారంగి చెప్పారు. అవినీతిని అరికట్టడానికి, రాజకీయాల నేరమయీకరణను నివారించడానికి ప్రభుత్వం ఈ బిల్లును తీసువచ్చిందని తెలిపారు. "ప్రస్తుతానికి దీనిని పెండింగ్‌లో ఉంచాం. మేం మొత్తం 27 రాజకీయ పార్టీలకు రెండు లేఖలు రాశాము. అందులో ఒకటి 2026 మే 13న, మరొకటి 2026 జూన్ 30న రాశాం. అయితే, 5 పార్టీలు తమ సూచనలను పంపినప్పటికీ, ఇందులో భాగస్వాములు కావడానికి నిరాకరించాయి. అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లాలని ప్రభుత్వం భావించింది. కాబట్టి ఇతర పార్టీల సభ్యులతో మేము చర్చలు జరిపాం. ఈ బిల్లు దేశంపై సుదూర ప్రభావాలను చూపుతుందనే విషయంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ప్రభుత్వ ఉద్దేశం సరైనదేనని అందరూ అంగీకరించినప్పటికీ, ఈ ప్రతిపాదనపై మరింత చర్చ, పరిశీలన



అవసరమని భావించారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీలతో కూడా చర్చలు కొనసాగుతున్నాయి" అని అపరాజిత సారంగి తెలిపారు.

**గతేడాదే లోక్ సభలో బిల్లు ప్రవేశ పెట్టిన హోంమంత్రి**

గత ఏడాది ఆగస్టులో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం, ప్రతిపక్షాల నుంచి తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. దీనిపై సమగ్ర పరిశీలన నిమిత్తం అపరాజితా సారంగీ నేతృత్వంలో జేపీసీని నియమించారు. తమ అభ్యంతరాలను అధికారపక్షం సులభంగా బేఖాతరు చేస్తుందని పేర్కొంటూ కాంగ్రెస్ సహ విపక్ష ఇండియా కూటమి సభ్యులంతా జేపీసీని బహిష్కరించారు. తమ ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు ఈ చట్టాన్ని ఉపయోగించే అవకాశం ఉందని ఆరోపించాయి. అనంతరం ఈ ముసాయిదా చట్టాలను పార్లమెంటు సంయుక్త కమిటీకి పంపారు.

**'నిర్బంధంలో ఉంటే శాశ్వతంగా తొలగించకుండా సస్పెండ్ చేయాలి'**

మరోవైపు, జేపీసీ ముసాయిదా నివేదికలో కీలక సూచనలు చేసింది. తీవ్రమైన నేరారోపణలపై ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులను వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉంటే శాశ్వతంగా తొలగించకుండా సస్పెండ్ చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. అలాంటి వ్యక్తులు నిర్దోషులుగా విడుదలైనా లేదా నిర్దిష్ట కాలంలోగా విచారణ ముందుకు సాగకపోయినా, నిర్ణయాన్ని స్వయంచాలకంగా రద్దు చేసే నిబంధనను కూడా ఇది ప్రతిపాదించింది. గత ఆగస్టులో ప్రవేశపెట్టిన ఈ బిల్లు ప్రకారం, ప్రధానమంత్రి, మంత్రులు లేదా ముఖ్యమంత్రులు స్వచ్ఛందంగా పదవి నుంచి వైదొలగకపోతే, వారిని నిర్బంధించిన 31వ రోజున స్వయంచాలకంగా తొలగించవచ్చు. సన్‌సెట్ లేదా ఆటోమేటిక్ రివర్సల్ క్లాజ్‌ను ప్రవేశపెట్టాలని ప్రతిపాదిస్తూ, మంత్రి నిర్దోషిగా విడుదలైనా లేదా నిర్దిష్ట కాలంలోగా విచారణ ముందుకు సాగకపోయినా సస్పెన్షన్ స్వయంచాలకంగా ముగిసిపోవాలని అది పేర్కొంది. కాగా, పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ఈ బిల్లుపై చర్చలు చేపట్టే అవకాశాలున్నాయి.

## ప్రభుత్వోద్యోగులకు మహా భరోసా న్యూ హెల్త్ స్కీమ్

మొదటి పేజి తరువాయి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహకారంతో ఉద్యోగులు, పెన్షనర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని మరింత సమర్థవంతమైన, సుస్థిరమైన, పారదర్శకమైన న్యూ ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను రూపొందించామని మంత్రి తెలిపారు. గతంలో అమలులో ఉన్న హెల్త్ స్కీమ్‌లో ప్యాకేజీ రేట్లు తక్కువగా ఉండటంతో అనేక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ భాగస్వామ్యం కావడం లేదని, క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యం, ఉద్యోగుల ప్రాతినిధ్యం లేకపోవడం, ప్యాకేజీల సవరణలో పరిమితులు వంటి సమస్యలు ఉన్నాయని తెలిపారు. వాటన్నింటికీ శాశ్వత పరిష్కారంగా ఈ కొత్త పథకాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ స్కీమ్ అమలులో ఉద్యోగులు, పెన్షనర్ల కంట్రిబ్యూషన్‌కు సమానంగా ప్రభుత్వం కంట్రిబ్యూట్ చేస్తుందని, ప్రతి పైసాను ఈహెచ్ఎస్ అమలు కోసమే వినియోగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కామినేని, కాంటినెంటల్, కేర్, స్టార్, బసవతారకం వంటి ప్రముఖ కార్పొరేట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో కూడా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు అత్యాధునిక వైద్య సేవలు పొందే అవకాశం కల్పించామని చెప్పారు. ఈ పథకంలో భాగస్వామ్యమైన అన్ని హాస్పిటళ్ల యాజమాన్యాలు, డాక్టర్లకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. ట్రస్టులో ప్రభుత్వం తరఫున 17 మంది, ఉద్యోగుల తరఫున 10 మంది, పెన్షనర్ల తరఫున ముగ్గురు సభ్యులు ఉండటం వల్ల ఉద్యోగుల భాగస్వామ్యంతో పారదర్శకంగా పథకం అమలవుతుందని వివరించారు. ఉద్యోగులు, పెన్షనర్లు తమ డిజిటల్ హెల్త్ కార్డులను వెబ్ పోర్టల్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం




కల్పించామని తెలిపారు. ప్రీ-ఆథరైజేషన్ నుంచి క్లెయిమ్ సెటిల్‌మెంట్ వరకు మొత్తం ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణలో వెల్‌నెస్ సెంటర్ల పాత్ర అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 12 వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ప్రతిరోజూ సుమారు 1,800 మందికి ఔట్‌పేషెంట్ సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రతీ కేంద్రంలో ఎంబీబీఎస్, స్పెషలిస్ట్ డాక్టర్లు, తెలంగాణ డయాగ్నస్టిక్స్ ద్వారా ల్యాబ్ పరీక్షలు, బ్రాండెడ్ మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వెల్‌నెస్ సెంటర్లు లేని 24 జిల్లాల్లో 24 వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి ఈ సేవలను మరింత విస్తరిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ సభ్యులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, పెన్షనర్ల సంఘాల నాయకులు, నెట్‌వర్క్ హాస్పిటల్స్ ప్రతినిధులు, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకం : డిప్యూటీ సీఎంకు ఉద్యోగుల కృతజ్ఞతలు**

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్య కార్డుల అమలుకు శ్రీకారం చుట్టడం పట్ల ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగులు, పెన్షనర్లకు నాణ్యమైన, నగదు రహిత వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక చొరవ తీసుకుని ఆరోగ్య కార్డుల అమలును వేగవంతం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ చైర్మన్ లచ్చిరెడ్డి, ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ఈహెచ్‌సీటీ ట్రస్ట్ మెంబర్ దేవరకొండ సైదులు, ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.పోచయ్య, ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు, ఈహెచ్‌సీటీ ట్రస్ట్ మెంబర్ సదానందం గౌడ్, పెన్షనర్ల అసోసియేషన్ చైర్‌పర్సన్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆదర్శప్రాయమని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఉద్యోగులు, పెన్షనర్ల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యుత్ అవసరాలకు సింగరేణి అండ

### తెలంగాణకే తొలి ప్రాధాన్యం... థర్మల్ విద్యుత్ కేంద్రాలకు 72 శాతం బొగ్గు సరఫరా
### ఎల్‌నినో ప్రభావంతో పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా అదనపు బొగ్గు రవాణాపై దృష్టి : సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి




హైదరాబాద్, **(దిక్సూచి ప్రతినిధి) జూలై 17:** తెలంగాణలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర థర్మల్ విద్యుత్ కేంద్రాలకు నిరంతరాయంగా బొగ్గు సరఫరా చేయడం సింగరేణి ప్రధాన బాధ్యతగా భావిస్తోందని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి స్పష్టం చేశారు. ప్రస్తుతం సింగరేణి ఉత్పత్తి చేస్తున్న మొత్తం బొగ్గులో సుమారు 72 శాతం తెలంగాణ జెన్‌కో విద్యుత్ కేంద్రాలు, రామగుండం ఎన్‌టీపీసీ, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లకే సరఫరా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం సింగరేణి భవన్‌లో తెలంగాణ జెన్‌కో సీఎండీ డాక్టర్ హరీష్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో బొగ్గు ఉత్పత్తి, రవాణా, విద్యుత్ డిమాండ్, నిల్వలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్నందున విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తి నుంచి రవాణా వరకు ప్రతి దశలో సమన్వయంతో పనిచేసి విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్న ఆయన, అవసరమైతే ఇతర రాష్ట్రాలకు కేటాయించే బొగ్గులో నుంచి కూడా సర్దుబాటు చేసి తెలంగాణ విద్యుత్ కేంద్రాల అవసరాలను ముందుగా తీర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బొగ్గు రవాణా వేగవంతం చేసేందుకు ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడతామని వెల్లడించారు. వర్షాకాలంలో ఉపరితల గనుల్లో బొగ్గు ఉత్పత్తి తగ్గకుండా అన్ని ఏరియా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఉత్పత్తితో పాటు నాణ్యత విషయంలో కూడా ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. తెలంగాణ జెన్‌కో సీఎండీ డాక్టర్ హరీష్ మాట్లాడుతూ, విద్యుత్ కేంద్రాల వద్ద బొగ్గు నిల్వలను నిరంతరం సమీక్షిస్తున్నామని తెలిపారు. రవాణాలో ఎదురయ్యే సమస్యలను స్థానిక స్థాయిలోనే వెంటనే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ ఉత్పత్తి అంతరాయం లేకుండా కొనసాగేందుకు సింగరేణిజెన్‌కో అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్.వి. సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, ఎం. తిరుమలరావు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జీఎం (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్‌తో పాటు జెన్‌కో డైరెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ నియామకాల్లో పారదర్శకతే ప్రమాణం కావాలి

### రాజకీయ ఒత్తిళ్లు, సిఫార్సులకు తావులేకుండా మెరిట్‌తోనే ఎంపికలు జరపాలి: సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్



మర్రిగూడ, **(దిక్సూచి ప్రతినిధి) జూలై 17:** గ్రామీణ ప్రాంత మహిళలకు ఉపాధి కల్పించే అంగన్వాడీ నియామక ప్రక్రియలో ఎలాంటి రాజకీయ జోక్యం, సిఫార్సులు లేదా ప్రభావాలకు అవకాశం ఇవ్వకుండా, పూర్తిగా అర్హత, మెరిట్‌ను ప్రామాణికంగా తీసుకుని ఎంపికలు చేపట్టాలని యరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అధికారులను కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలను తూచా తప్పకుండా అమలు చేసి, నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ మాట్లాడుతూ చింతపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మర్రిగూడ మండలంలో 5 అంగన్వాడీ టీచర్, 4 ఆయా పోస్టుల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా, టీచర్ పోస్టులకు 67 మంది, ఆయా పోస్టులకు 24 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు . మొత్తం 91 మంది అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన ప్రస్తుతం కొనసాగుతోందని తెలియజేశారు. అంగన్వాడీ ఉద్యోగాల కోసం అనేక మంది గ్రామీణ మహిళలు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. అలాంటి అవకాశాలు రాజకీయ పలుకుబడి ఉన్నవారికో, సిఫార్సులతో వచ్చే వారికో దక్కితే నిజమైన అర్హుల భవిష్యత్తు దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారుల విద్య, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నందున సేవాభావం, అంకితభావం, అర్హత కలిగిన అభ్యర్థులనే ఎంపిక చేయాలని ఆయన సూచించారు. ప్రతి దరఖాస్తును సమాన దృష్టితో పరిశీలించి, మెరిట్ జాబితా ఆధారంగా ఎంపికలు చేపడితే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతుందని, నియామక ప్రక్రియపై ఎలాంటి అనుమానాలకు తావు ఉండదని ఆయన పేర్కొన్నారు.

## ఈశ్వరమ్మ యాదవ్‌కు అండగా బీఆర్ఎస్ నేతలు

### మహిళలను అవమానించడం కాంగ్రెస్ సంస్కృతి కాదా?.. జక్కిడి శివచరణ్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గెల్లు శ్రీనివాస్ యాదవ్





ఎల్బీనగర్ జోన్ **(దిక్సూచి ప్రతినిధి) జూలై 17:** చైతన్యపురి: యాదాద్రి దేవస్థానం పాలక మండలి సభ్యురాలు, సీనియర్ బీసీ నాయకురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్‌పై యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మహిళా సమాజాన్ని, బీసీ వర్గాలను తీవ్రంగా అవమానించాయని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. సుదీర్ఘకాలంగా ప్రజా సేవలో ఉన్న మహిళా నాయకురాలిని లక్ష్యంగా చేసుకుని అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. చింతలకుంటలోని ఈశ్వరమ్మ యాదవ్ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై పోరాడుతూ సామాజిక సేవలో కొనసాగుతున్న నాయకురాలిపై వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమన్నారు. బీసీ వర్గాలకు చెందిన నాయకులను కించపరిచే ధోరణిని కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహిస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని విమర్శించారు. జక్కిడి శివచరణ్ రెడ్డి తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం కూడా ప్రశ్నార్థకమన్నారు. మహిళల గౌరవాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే మౌనం పాటించడం బాధాకరమని వ్యాఖ్యానించారు. బాధితురాలికి పూర్తి రక్షణ కల్పించడంతో పాటు ఆమెపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈశ్వరమ్మ యాదవ్‌ను రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా పరామర్శించి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం సునీల్ కుమార్, పోకల ఎలిజబెత్, బీసీ సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 50 రోజుల నిరీక్షణకు తెర...
## భార్య ఒడికి చేరిన మహేష్

### 'ప్రభాత సూర్య'లో అదృశ్య వార్త ప్రచురణ.. పోలీసుల గాలింపుతో ఆచూకీ లభ్యం




మర్రిగూడ, **(దిక్సూచి ప్రతినిధి) జూలై 17:** 50 రోజులుగా భర్త ఆచూకీ కోసం ఎదురుచూసిన ఓ మహిళ నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. వట్టిపల్లి గ్రామానికి చెందిన పడకంటి మహేష్‌ను మర్రిగూడ పోలీసులు గుర్తించి సురక్షితంగా అతని భార్య శివలీలకు అప్పగించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకోగా, గ్రామస్థులు కూడా ఆనందం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం వట్టిపల్లి గ్రామానికి చెందిన పడకంటి మహేష్ తన మొబైల్ ఫోన్‌ను ఇంట్లోనే వదిలివేసి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బంధువులు, స్నేహితులు, తెలిసిన ప్రాంతాలన్నింటిలో వెతికినా ఫలితం లేకపోవడంతో ఆయన భార్య శివలీల మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై లి'నేటి ప్రభాత సూర్య'లిలో కూడా "మహేష్ అదృశ్యం" పేరుతో కథనం ప్రచురితమై ప్రజల దృష్టికి తీసుకెళ్లబడింది. ఫిర్యాదు అందుకున్న ఎస్సై రాంబాబు కేసు నమోదు చేసి, మహేష్ ఆచూకీ కోసం ప్రత్యేక దృష్టి సారించారు. సాంకేతిక ఆధారాలతో పాటు పలు ప్రాంతాల్లో విచారణ కొనసాగిస్తూ, వివిధ కోణాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు శుక్రవారం మాల్ సమీపంలో మహేష్‌ను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. మహేష్‌ను క్షేమంగా భార్య శివలీలకు అప్పగించారు. దాదాపు 50 రోజుల తర్వాత భర్త కళ్లముందు కనిపించడంతో శివలీల భావోద్వేగానికి గురయ్యారు. కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మహేష్‌ను సురక్షితంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఎస్సై రాంబాబు, హెడ్ కానిస్టేబుళ్లు ప్రదీప్, ప్రశాంత్, యాదగిరిలను గ్రామస్థులు అభినందించారు. ప్రజలు ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని పోలీసులు సూచించారు.

## ఇలాంటి సిలిండర్‌ను అస్సలు తీసుకోకండి..
## చాలా మందికి తెలియని సీక్రెట్ ఇదే!

చాలామంది గ్యాస్ సిలిండర్లకు ఎక్స్పైరీ డేట్ ఉంటుందని పొరపడుతుంటారు. వాస్తవానికి, సిలిండర్‌పై ఉండేది టెస్ట్ డ్యూ డేట్ కోడ్ మాత్రమే. ప్రతి సిలిండర్ దాని భద్రతను నిర్ధారించడానికి క్రమానుగతంగా తనిఖీ చేయబడుతుంది. ఈ కోడ్‌ను ఎలా చదవాలో, దాని ప్రాముఖ్యత ఏమిటో తెలుసుకుని మీ ఇంటి భద్రతను పెంచుకోండి.. గ్యాస్ సిలిండర్లకు ఎక్స్పైరీ డేట్ ఉంటుందని

## భార్యాభర్తల దగ్గర ఈ సర్టిఫికేట్ ఉండాల్సిందే
## లేదంటే ఆస్తి, ఇన్సూరెన్స్ విషయాల్లో రిస్క్ తప్పదు

కొత్తగా పెళ్లయిన జంటలు విదేశాలకు వెళ్లాలని ప్లాన్ చేస్తున్నారా? లేదా ఉమ్మడిగా హోమ్ లోన్ తీసుకోవాలనుకుంటున్నారా? అయితే మీకు ఖచ్చితంగా కావాల్సింది మ్యారేజ్ సర్టిఫికేట్. పూర్వ కాలంలో పెళ్లి పత్రిక, సాక్షులు ఉంటే సరిపోయేది కానీ, నేటి ఆధునిక చట్టాల ప్రకారం వివాహ నమోదు లేకపోతే తీవ్రమైన ఆర్థిక, చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. మన దేశంలో వివాహం అనేది కేవలం ఒక సామాజిక, మతపరమైన బంధం మాత్రమే కాదు.. అత్యంత ముఖ్యమైన చట్టపరమైన సంబంధం కూడా. పెళ్లి వేడుకలు, ఆచారాలు ఘనంగా పూర్తి కాగానే చాలామంది దంపతులు అంతా అయిపోయిందనుకుంటారు. కానీ అసలైన చట్టపరమైన రక్షణ కల్పించే వివాహ నమోదు ప్రక్రియను మాత్రం నిర్లక్ష్యం చేస్తారు. ఇప్పుడేం అర్జెంట్ లేదంటూ వాయిదా వేస్తుంటారు. అయితే మారుతున్న కాలంలో.. మ్యారేజ్ సర్టిఫికేట్ అనేది కేవలం ఒక లాంఛనప్రాయమైన పేపర్ కాదు. భార్యాభర్తలు అనేక చట్టపరమైన హక్కులను, ప్రభుత్వ సౌకర్యాలను పొందడానికి ఇది ఒక సంజీవని లాంటిది.


SCHEDULE
FORM – A
(Issued under the Provisions of Section 12 of Telangana Compulsory Registration of Marriage Act, 2002)

MARRIAGE CERTIFICATE

Certificate No: Date:

I hereby certify that I have registered under the Telangana Compulsory Registration of Marriage Act, 2002, the marriage of bridegroom ______
S/o ______ R/o ______
with bride ______ D/o ______
R/o ______ on this ______ day of 201__ in pursuance of the memorandum dated the day of ______ received by me and the same has been entered as Serial No. ______ in Page ______ of the Register of Marriages maintained by me for the year ______.

Marriage Officer / Panchayat Secretary
Gram Panchayat –

With reference to:
1) G.O.Ms.No.16, Dept., for WCD&SC, Dt: 23-12-2014 Adaptation of AP Compulsory Marriage Registration Act to State of Telangana.
2) G.O.Ms.No.19, Dept., for WCD&SC, Dt: 31-12-2014 for appointing Panchayat Secretaries as Marriage Officers in Gram Panchayats.



**రిజిస్ట్రేషన్ లేకపోతే ఏమవుతుంది?**

2006 నాటి ప్రసిద్ధ సీమా వర్సెస్ అశ్వనీ కుమార్ కేసులో సుప్రీంకోర్టు దేశంలోని అన్ని రాష్ట్రాలలో వివాహ నమోదును తప్పనిసరి చేయాలని కఠినమైన ఆదేశాలు జారీ చేసింది. చాలామందికి ఒక అపోహ ఉంటుంది.. రిజిస్ట్రేషన్ లేకపోతే పెళ్లి చెల్లదా? అని. ఖచ్చితంగా చెల్లుతుంది.. రిజిస్ట్రేషన్ లేనంత మాత్రాన వివాహం చెల్లకుండా పోదు. కానీ, భవిష్యత్తులో ఏదైనా వైవాహిక వివాదం, ఆస్తి సమస్య లేదా హక్కులకు సంబంధించిన ప్రశ్న తలెత్తితే.. వివాహాన్ని చట్టబద్ధంగా నిరూపించుకోవడానికి మరిన్ని పత్రాలు, సాక్షులు అవసరమవుతారు. అదే మ్యారేజ్ సర్టిఫికేట్ ఉంటే ఆ ప్రక్రియ చాలా సులభతరం అవుతుంది.

మ్యారేజ్ సర్టిఫికేట్ లేకపోతే ఎదురయ్యే 4 పెద్ద ఇబ్బందులు

**పాస్‌పోర్ట్, వీసా ప్రక్రియలో పెద్ద అడ్డంకి..**

కొత్తగా పెళ్లయిన జంటలు విదేశాలకు వెళ్లాలన్నా, అక్కడ ఉద్యోగం చేయాలన్నా లేదా శాశ్వత నివాసం పొందాలన్నా వివాహ ధృవీకరణ పత్రం మొదటి, అత్యంత ముఖ్యమైన పత్రం. పాస్‌పోర్ట్‌లో జీవిత భాగస్వామి పేరు నమోదు చేయాలన్నా, స్పౌస్ వీసా లేదా డిపెండెంట్ వీసా పొందాలన్నా ఇది తప్పనిసరి. సర్టిఫికేట్ లేకపోతే వీసా ప్రక్రియ అత్యంత సంక్లిష్టంగా, సమస్యాత్మకంగా మారుతుంది.

**జాయింట్ బ్యాంక్ అకౌంట్, ఇన్వెస్ట్‌మెంట్లు కష్టమే..**

పెళ్లయ్యాక ఉమ్మడి బ్యాంక్ ఖాతాలు తెరవాలన్నా, ఫిక్స్‌డ్ డిపాజిట్లు లేదా ఇతర పెద్ద ఆర్థిక పెట్టుబడి పథకాలకు జీవిత భాగస్వామి పేరును యాడ్ చేయాలన్నా బ్యాంకులు వివాహ ధృవీకరణ పత్రాన్ని అడుగుతాయి. లేదంటే అదనపు చట్టపరమైన పత్రాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తుంది.

**ఉమ్మడి రుణాలు ఆలస్యం**

చాలా జంటలు కొత్త ఇల్లు కొనడానికి ఉమ్మడిగా హోమ్ లోన్ లేదా వ్యాపార రుణాలు తీసుకుంటారు. బ్యాంకులు లోన్ ఆమోదించే ముందు భార్యాభర్తల బంధానికి అధికారిక రుజువుగా ఈ సర్టిఫికేట్ అడుగుతాయి. ఇది లేకపోతే రుణ ఆమోద ప్రక్రియ విపరీతంగా ఆలస్యం అవుతుంది.

**ఇన్సూరెన్స్ క్లెయిమ్, వారసత్వ వివాదాలు..**

జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలలో జీవిత భాగస్వామిని నామినీగా చేర్చే ప్రక్రియ సర్టిఫికేట్ లేకపోతే సుదీర్ఘంగా సాగుతుంది. ఏదైనా కష్టసమయం వచ్చి క్లెయిమ్ చేసుకోవాల్సి వచ్చినప్పుడు బంధాన్ని నిరూపించుకోవడం పెద్ద సవాలుగా మారుతుంది. అలాగే ఆస్తి పంపకాలు, వారసత్వ వివాదాలు తలెత్తినప్పుడు అధికారిక రికార్డు లేకపోతే సమస్యలు కొనితెచ్చుకున్నట్లే అవుతుంది.

**భర్త అకాల మరణం చెందితే కోర్టుల చుట్టూ తిరగాల్సిందేనా?**

నిజంగా ఇది చాలా సున్నితమైన, ఆలోచించాల్సిన విషయం. ఒకవేళ భర్త అకాల మరణం చెందితే.. వివాహం నమోదు కానట్లయితే, భార్య తన పేరు మీదకు బ్యాంక్ అకౌంట్లు లేదా ఆస్తిని బదిలీ చేయించుకోవడానికి కోర్టుల నుండి వారసత్వ ధృవీకరణ పత్రం పొందవలసి వస్తుంది. ఇది చాలా సుదీర్ఘమైన, ఖరీదైన చట్టపరమైన ప్రక్రియ. అదే వివాహ ధృవీకరణ పత్రం ఉంటే ఈ కష్టాలన్నీ తప్పుతాయి. ఇక ప్రభుత్వ ఉద్యోగుల విషయానికి వస్తే.. ఫ్యామిలీ పెన్షన్, మెడికల్ సదుపాయాలు, డిపెండెంట్ ప్రయోజనాలు పొందడానికి ఈ పత్రం ప్రాణాధారం.

**రిజిస్ట్రేషన్ ఎలా చేసుకోవాలి?**

దేశంలో వివాహ నమోదు అనేది ఆయా మతాల వ్యక్తిగత వివాహ చట్టాల ప్రకారం లేదా ప్రత్యేక వివాహ చట్టం, 1954 ప్రకారం జరుగుతుంది. మీ గుర్తింపు కార్డు, నివాస ధృవీకరణ పత్రం , పెళ్లి ఫోటోలు, సాక్షుల ఆధారంగా దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలలో ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా ఈ ప్రక్రియను చాలా సులభంగా పూర్తి చేయవచ్చు.

## బ్యాంక్ ఖాతాదారులకు అలర్ట్ 6 బ్యాంకులకు
## భారీ జరిమానా మరో బ్యాంక్ లైసెన్స్ రద్దు చేసిన ఆర్‌బీఐ..!




ఆర్‌బీఐ చర్యలు బ్యాంకింగ్ వ్యవస్థలో పారదర్శకత, క్రమశిక్షణను తీసుకురావడమే కాకుండా, డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి. చాలావరకు సహకార బ్యాంకులు సక్రమంగా పనిచేస్తున్నప్పటికీ, నిబంధనలు పాటించని వాటిపై మాత్రమే ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటోంది. అయితే ఆర్బీఐ.. ప్రజలు తమ కష్టార్జితాన్ని బ్యాంక్‌లలో సురక్షితంగా ఉంచుకోవాలని భావిస్తారు. అయితే, నిబంధనలను ఉల్లంఘిస్తున్న బ్యాంక్‌లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల కాలంలో పలు సహకార బ్యాంకులపై ఆర్‌బీఐ జరిమానాలు విధించడమే కాకుండా, ఒక బ్యాంక్ లైసెన్స్‌ను కూడా రద్దు చేసింది. ఈ చర్యల వెనుక గల కారణాలు, వీటివల్ల డిపాజిటర్లపై పడే ప్రభావం, అలాగే మీ డబ్బు భద్రత గురించి వివరంగా తెలుసుకుందాం.

**ఆర్‌బీఐ చర్యలు తీసుకున్న బ్యాంకులు, కారణాలు:**

1. ది నబపల్లి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (పశ్చిమ బెంగాల్): ఈ బ్యాంక్‌పై కర రూ.3 లక్షల జరిమానా విధించారు. కస్టమర్ల ఖీజ (నో యువర్ కస్టమర్) రికార్డులను జఖీజ= (సెంట్రల్ ఖీజ రికార్డ్స్ రిజిస్ట్రీ) పోర్టల్‌లో సకాలంలో అప్‌లోడ్ చేయనందుకు ఈ చర్య తీసుకున్నారు.

2. ది మోదరన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (మహారాష్ట్ర): ఈ బ్యాంక్‌పై రూ.1 లక్ష జరిమానా పడింది. ఎక్స్‌పోజర్ నిబంధనలను ఉల్లంఘించి ఒకే రుణగ్రహీతకు నిర్దేశించిన పరిమితికి మించి రుణం ఇవ్వడం, ఖీజ రికార్డులను సకాలంలో అప్‌లోడ్ చేయకపోవడం వంటి తప్పులు చేసింది.

3. ది లాల్‌గుడి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ (తమిళనాడు): ఈ బ్యాంక్‌కు రూ.1 లక్ష జరిమానా విధించారు. క్యాపిటల్ అడిక్వసీ (మూలధన పర్యాప్తత) నిబంధనలను పాటించకపోవడం, జ=యా= (క్యాపిటల్ టు రిస్క్-వెయిటెడ్ అసెట్ రేషియో) తక్కువగా ఉన్నప్పటికీ షేర్ క్యాపిటల్‌ను తిరిగి ఇవ్వడం, షేర్ లింకింగ్ టు బారోయింగ్ నిబంధనలను పాటించకుండా రుణాలు మంజూరు చేయడం దీనికి కారణాలు.

4. జిల్లా సహకారి కేంద్రీయ బ్యాంక్ (మధ్యప్రదేశ్): రూ.1.5 లక్షల జరిమానా. అన్‌క్లెయిమ్డ్ మొత్తాన్ని ఐజూాఖీ (డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్)కు సకాలంలో బదిలీ చేయకపోవడం, ఖాతాల రిస్క్ కేటగరైజేషన్‌ను సమీక్షించకపోవడం.

5. శ్రీ కడి నాగరిక్ సహకారి బ్యాంక్ లిమిటెడ్ (గుజరాత్): అత్యధికంగా రూ.16.30 లక్షల జరిమానా విధించింది. ఒకే గ్రూప్ ఆఫ్ బారోయర్స్‌కు పరిమితికి మించి రుణం ఇవ్వడం, రుణాల వినియోగాన్ని పర్యవేక్షించకపోవడం.

6. యూత్ డెవలప్‌మెంట్ కో-ఆపరేటివ్ బ్యాంక్: రూ.40,000 జరిమానా. సరైన ఖీజ లేకుండా ఇన్‌యాక్టివ్ ఖాతాలను మళ్లీ యాక్టివేట్ చేయడం.

**సర్వోదయ కో-ఆపరేటివ్ బ్యాంక్ లైసెన్స్ రద్దు:**

ఆర్‌బీఐ అత్యంత కఠినమైన చర్యను సర్వోదయ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌పై తీసుకుంది. దీని బ్యాంకింగ్ లైసెన్స్‌ను రద్దు చేసింది. బ్యాంకు వద్ద తగినంత మూలధనం లేకపోవడం, ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటం, డిపాజిటర్ల ప్రయోజనాలకు ప్రమాదం పొంచి ఉండటం వంటి కారణాలను ఆర్‌బీఐ పేర్కొంది.

**డిపాజిటర్లు ఆందోళన చెందాలా?**

ఆర్‌బీఐ స్పష్టం చేసిన ప్రకారం, ఈ జరిమానాలు లేదా చర్యలు డిపాజిటర్ల ఖాతాలపై ఎటువంటి ప్రభావం చూపవు. వారి మునుపటి లావాదేవీలు చెల్లుబాటు అవుతాయి.

# స్పోర్ట్స్

FIFA చరిత్రలో తొలిసారి

## వరల్డ్ కప్ విన్నర్లకు స్పెషల్ రింగ్స్ దీని ప్రత్యేకత ఏంటంటే?

2026 ఫిఫా ప్రపంచ కప్ ఫైనల్ అర్జెంటీనా వర్సెస్? స్పెయిన్ విజేతగా నిలిచిన జట్టు ప్లేయర్లకు ఫిఫా సర్?ప్రైజ్




2026 ఫిఫా ఫుట్?బాల్ ప్రపంచకప్? విషయంలో నిర్వాహకులు తొలి నుంచే వినూత్నంగా ఆలోచిస్తున్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఈసారి 48 జట్లతో టోర్నమెంట్?ను నిర్వహించారు. దీంతో ఆడియెన్స్?లో భారీ ఆదరణ దక్కింది. ఇక ప్రస్తుతం టోర్నీ క్లైమాక్స్?కు చేరుకుంది. జులై 20న డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా – మాజీ ఛాంపియన్ స్పెయిన్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ ఉండనుంది. ఈ నేపథ్యంలో నిర్వాహకులు ఆటగాళ్లకు ఓ సర్?ప్రైజ్ ఇవ్వనుంది. ఫైనల్?లో విజేతగా నిలిచిన జట్టుకు టైటిల్?తోపాటుగా ఆటగాళ్లకు ఒక్కొక్కరికి ఛాంపియన్ ఉంగరాలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది.

### చరిత్రలో తొలిసారిగా

ఫిఫా సంప్రదాయం ప్రకారం, ఫైనల్?లో నెగ్గిన జట్టుకు ట్రోఫీ అందిస్తారు. అలాగే జట్టు ప్లేయర్లందరికీ గోల్డ్ మెడల్స్ బహుకరిస్తారు. అయితే ఈసారి నిర్వాహకులు టోర్నీని మరింత స్పెషల్?గా మార్చారు. చరిత్రలో తొలిసారిగా విన్నర్లకు ట్రోఫీ, గోల్డ్ మెడల్స్?తోపాటు ప్రత్యేకమైన ఛాంపియన్ రింగ్స్ ఇవ్వనున్నట్లు ఫిఫా అధికారికంగా ప్రకటించింది. ఈ ఉంగరాలకు సంబంధించి ఫొటోలు, వీడియోలు రిలీజ్ చేసింది. అయితే వీటిని లిమిటెడ్ ఎడిషన్?తో ప్రత్యేకంగా తయారు చేయించినట్లు ఫిఫా తెలిపింది. "ఫిఫా 2026 విన్నర్లకు అమెరికా న్యూజెర్సీ స్టేడియంలో ఐకానిక్ ట్రోఫీ, ప్రతిష్టాత్మక బంగారు పతకాలతో పాటు విన్నర్ టీమ్ ప్లేయర్లకు కొత్త చిహ్నాన్ని ప్రదానం చేయనున్నాం. ఫిఫా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా టోర్నమెంట్ విజేతలు ప్రత్యేకంగా స్పెషల్ ఛాంపియన్‌షిప్ రింగ్స్? అందుకుంటారు. విజేతలకు రింగులు ప్రదానం చేయడం అమెరికన్ క్రీడల సంప్రదాయం. అయితే ఈ సంప్రదాయాన్ని ఇప్పుడు ప్రపంచ ఫుట్‌బాల్ క్రీడలోకి తీసుకువస్తున్నాం' అని ఫిఫా పేర్కొంది.

### లిమిటెడ్ ఎడిషన్!

2026 టోర్నమెంట్?కు గుర్తుగా 2026 ఉంగరాలను మాత్రమే తయారు చేయించారు. ఇందులో విజేత జట్టుకు 30 ఉంగరాలు కేటాయిస్తారు. మిగిలిన 1996 ఉంగరాలను ఫుట్?బాల్ అభిమానుల కోసం అఫీషియల్ లైసెన్స్?తో రిజర్వ్ చేశారు. వీటిని కావాలనుకున్న అభిమానులు ఫిఫా వెబ్?సైట్? నుంచి కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అయితే దీని ధర మాత్రం ఇంకా నిర్ణయించలేదు.

### రింగ్స్ స్పెషాలిటీ

ప్రతి ఉంగరానికి ఒక వైపున ఫిఫా ప్రపంచ కప్ ట్రోఫీ డిజైన్ ఉంటుంది. ఇంకోవైపు 'ఛాంపియన్స్ రింగ్ ఫిఫా వరల్డ్?కప్' అని ఇంగ్లిష్?లో రాసి ఉంటుంది. ప్రతి ఉంగరానికి ప్రత్యేక నెంబర్ ఉంటుంది. ఈ ఉంగరంతోపాటు దానితో పాటు ధ్రువీకరణ పత్రం కూడా అందిస్తారు. అయితే ఈ ఉంగరం పూర్తిగా బంగారం వర్ణంలో కనిపిస్తుంది. కానీ, ఏ లోహంతో తయారు చేయించారనేది తెలియాల్సి ఉంది.

### ముందుగా వాళ్లకు!

ఫైనల్ మ్యాచ్ ముగిసిన వెంటనే ఆ సందర్భానికి గుర్తుగా విజేత జట్టు కెప్టెన్, ప్రధాన కోచ్‌లను ఈ తాత్కాలిక ఉంగరాలతో సత్కరిస్తారు. ఆ తర్వాత ఆయా ఆటగాళ్ల కచ్చితమైన సైజులకు అనుగుణంగా ప్రత్యేకంగా తయారు చేసి ఒరిజినల్ రింగులను అందించనున్నారు.

## రోహిత్‌ని తప్పించే ముందు

## వీటికి జవాబు చెప్పండి! సెలెక్టర్లకు ఫ్యాన్స్ సూటి ప్రశ్న




ఇంగ్లాండ్ పర్యటనలో రోహిత్ శర్మ పేలవ ఫామ్‌తో విమర్శలు ఎదుర్కొంటున్నప్పటికీ, 2027 వన్డే ప్రపంచకప్ ప్రణాళికల్లో అతడిని పక్కన పెట్టడం సరైన నిర్ణయం కాదని విశ్లేషకులు భావిస్తున్నారు. క్లిష్ట పరిస్థితులు, గత ప్రదర్శనలు, అనుభవం దృష్ట్యా రోహిత్‌కు మరో అవకాశం ఇవ్వాలని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇంగ్లాండ్ పర్యటనలో పేలవ ప్రదర్శనతో టీమిండియా వెటరన్ ఓపెనర్ రోహిత్ శర్మ భవిష్యత్తుపై తీవ్ర చర్చ సాగుతోంది. 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్‌ను దృష్టిలో పెట్టుకుని భారత జట్టు యాజమాన్యం దీర్ఘకాలిక ప్రణాళికల్లో రోహిత్‌కు స్థానం లేదని వార్తలు ఒక్కసారిగా గుప్పుమన్నాయి. కార్డిఫ్‌లో జరిగిన రెండో వన్డేలో రోహిత్ 47 బంతుల్లో 26 పరుగులు మాత్రమే చేయడంతో విమర్శలు మరింత పెరిగాయి. అయితే, ప్రస్తుతం రోహిత్ శర్మను జట్టు నుంచి తప్పించడం తొందరపాటు నిర్ణయం అవుతుందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

### రోహిత్ ఒక్కడే స్ట్రగుల్ కాలేదు..

ఇంగ్లాండ్ పరిస్థితుల్లో భారత బ్యాటర్లందరూ దాదాపు ఇబ్బందులు పడుతున్నారని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. రోహిత్ మాత్రమే కాకుండా విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్ వంటి కీలక బ్యాటర్లు కూడా ఈ సిరీస్‌లో నిలకడగా రాణించలేకపోయారు. కొత్త బంతి స్వింగ్, అదనపు బౌన్స్ వంటి పరిస్థితులు ఓపెనర్లకు మరింత సవాలుగా మారాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్క రోహిత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని నిర్ణయం తీసుకోవడం సరైన విధానం కాదని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

### మరో ఛాన్స్ అవసరం..

రోహిత్ కెప్టెన్సీ నుంచి తప్పుకున్న తర్వాత అతడు తన బ్యాటింగ్ శైలిలో మార్పులు చేసుకున్నాడు. దూకుడుగా ఆడే విధానానికి బదులుగా పరిస్థితులకు అనుగుణంగా ఆడేందుకు ప్రయత్నిస్తున్నాడు. అయితే ఈ మార్పు అతడి సహజ ఆటపై ప్రభావం చూపిందని భావిస్తున్నారు. స్వదేశంలో వెస్టిండీస్‌తో జరగనున్న తదుపరి వన్డే సిరీస్‌లో అతడికి మరో అవకాశం ఇస్తే తిరిగి తన పాత ఫామ్‌ను అందుకునే అవకాశాలు ఉన్నాయని మాజీ క్రికెటర్లు సూచిస్తున్నారు.

### మరీ అంత చెత్త ఫామ్ కాదు..

గణాంకాల పరంగా చూసినా రోహిత్ పరిస్థితి అంత నిరాశాజనకంగా లేదని విశ్లేషణలు చెబుతున్నాయి. గత 12 నెలల్లో భారత తరపున వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో అతడు రెండో స్థానంలో నిలిచాడు. ఈ కాలంలో ఒక సెంచరీతో పాటు నాలుగు అర్ధసెంచరీలు కూడా నమోదు చేశాడు. 2026లో అతడి సగటు, స్ట్రైక్‌రేట్ అతని స్థాయికి తగ్గట్లుగా లేకపోయినా, జట్టులో స్థానం కోల్పోయేంతగా పడిపోలేదని గణాంకాలు సూచిస్తున్నాయి. కాగా, 2022 నుంచి టీమిండియాలో తరచూ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వడం అవసరమే అయినప్పటికీ, రోహిత్ వంటి సీనియర్‌ని ఒక్క సిరీస్ ఆధారంగా పక్కన పెట్టడం సరైన నిర్ణయమా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2027 ప్రపంచకప్‌కు ఇంకా సమయం ఉండటంతో, అతడికి మరో అవకాశం ఇచ్చి తన సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశం కల్పించాలనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

## మూడో ప్లేస్ కోసం 'బ్రాంజ్ ఫైనల్' ఫిఫాలో ఈ 'ఎక్స్ ట్రా మ్యాచ్' వెనుకున్న స్టోరీ గురించి తెలుసా?

ఫ్రాన్స్ – ఇంగ్లాండ్ మధ్య మూడో స్థానం కోసం పోటీ

ఫిఫా వరల్డ్ కప్ బ్రాంజ్ ఫైనల్ మ్యాచ్ పై ప్రేక్షకుల ఆసక్తి- ఈ మ్యాచ్ వెనుక కారణం ఏంటి ఏ ఎడిషన్?లో ప్రవేశపెట్టారంటే?



2026 ఫిఫా వరల్డ్?కప్ క్లైమాక్స్?కు చేరుకుంది. జులై 20న డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా – మాజీ ఛాంపియన్ స్పెయిన్ ఫైనల్?లో టైటిల్? కోసం తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్? కంటే ముందు టోర్నీలో మూడో స్థానం కోసం ఇంకో పోరు జరగనుంది. సెమీ ఫైనల్స్?లో ఓడిపోయిన రెండు జట్ల మధ్య ఈ పోటీ ఉంటుంది. ఈ లెక్కన ఫ్రాన్స్ – ఇంగ్లాండ్ ఈ మ్యాచ్?లో పోటీ పడనున్నాయి. ఫిఫా లాంటి ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్?ల్లో మూడో స్థానం కోసం జరిగే పోటీ కూడా అత్యంత కీలకం. మరి ఈ విధానాన్ని ఫిఫాలో ఎప్పుడు తీసుకొచ్చారు? ఈ మ్యచ్ నిర్వాహణ వల్ల ఫిఫాకు ఏంటి లాభం? అనేది ఇప్పుడు చూద్దాం!

### బ్రాంజ్ ఫైనల్

ఫిఫా ప్రపంచ కప్?లో మూడో స్థానం కోసం జరిగే మ్యాచ్?ను బ్రాంజ్ ఫైనల్ (థర్డ్ ప్లేస్ ప్లేఆఫ్స్?) అంటారు. అయితే సెమీఫైనల్?లో ఓడిన రెండు జట్లు తమ ఆత్మ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి, టోర్నమెంట్‌ను విజయంతో ముగించడానికి ఇంకో అవకాశంగా ఉంటుందన్న ఉద్దేశంతో దీనికి తీసుకొచ్చారు. సెమీ ఫైనల్స్‌లో ఓడిపోయిన తర్వాత చాలా మంది ఆటగాళ్లు మానసికంగా కుంగిపోతారు. అందుకే నిరాశతో స్వదేశానికి వెళ్లకుండా ఉండేందుకు రెండో అవకాశంగా ఈ మ్యాచ్ నిర్వహిస్తారు. ఫిఫా ప్రపంచ కప్ వంటి పెద్ద వేదికలో ఈ బ్రాంజ్ ఫైనల్?లో నెగ్గినా దానిని గొప్ప విజయంగా, గుర్తింపుగా భావిస్తారు. అందుకే ఈ మ్యాచ్?లోనూ ఇరుజట్ల ఆటగాళ్లు అద్భుత పోరాట పటిమ ప్రదర్శిస్తాయి. ప్రతీ ఎడిషన్?లో ఈ బ్రాంజ్ ఫైనల్?కు కూడా లక్షలాది ప్రేక్షకుల ఆదరణ ఉంటుంది.

### బ్రాంజ్ ఫైనల్ మ్యాచ్ ఎప్పుడు ప్రారంభమైంది?

ఫిఫా ప్రారంభమై తొలి ఎడిషన్? (1930)లో మూడో స్థానం కోసం ప్రత్యేక మ్యాచ్ లేదు. ఆ తర్వాతి ఎడిషన్? ?ఇటలీ వేదికగా జరిగిన 1934లో ప్రవేశపెట్టారు. ఆ ఎడిషన్?లో ఈ బ్రాంజ్ ఫైనల్ మ్యాచ్?లో శక్తిమంతమైన ఆస్ట్రియాను 3- 2 తేడాతో ఓడించి జర్మనీ మూడో స్థానం దక్కించుకుంది. అలా ఈ బ్రాంజ్ ఫైనల్?లో తొలి జట్టుగా జర్మనీ నిలిచింది. ఆ తర్వాత జరిగిన 1938లో కూడా ఈ మ్యాచ్ విజయవంతంగా నిర్వహించారు. అయితే, రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సుదీర్ఘ విరామం అనంతరం బ్రెజిల్‌లో జరిగిన 1950 ప్రపంచ కప్‌లో ఈ మ్యాచ్‌ను తొలగించారు. కానీ, తదుపరి ఎడిషన్ 1954 ఫిఫాలో మళ్లీ అధికారికంగా పునరుద్ధరించారు. అప్పటి నుంచి అన్ని ప్రపంచ కప్‌లలో ఇది కూడా ప్రధాన మ్యాచ్‌గా కొనసాగుతోంది.

### ఫిఫాకు పెరిగిన ఆదాయం!

ఇలా అదనపు మ్యాచ్ నిర్వహించడం ద్వారా ఫిఫా, ఆతిథ్య నగరానికి మరింత ఆదాయాన్ని పొందే అవకాశం లభిస్తుంది. స్టేడియం టికెట్ల అమ్మకాలు, స్పాన్సర్‌షిప్‌లు, ప్రకటనలు, టెలివిజన్ ఛానెళ్ల ప్రసారాల ద్వారా ఫిఫాకు అదనంగా రెవెన్యూ వస్తుంది. హోటళ్లు, రవాణా, రెస్టారెంట్లు తదితర అంశాల్లో ఆతిథ్య నగరంలో కూడా మార్కెట్ ఉంటుంది. అలా ఈ బ్రాంజ్ ఫైనల్ మ్యాచ్? రెవెన్యూలోనూ తోడ్పడుతుంది. అంతేకాకుండా సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్?కు మధ్య ఉన్న గ్యాప్? కూడా ఈ మ్యాచ్?తో ప్రేక్షకులకు బోర్ కొట్టకుండా ఉంటుంది.

### 'గోల్డెన్ బూట్' రేసుపై ప్రభావం

అయితే ఈ మ్యాచ్? కేవలం మూడో స్థానం కోసమే కాదు. గోల్డెన్ బూట్ రేసుపైనా ప్రభావం చూపిస్తుంది. ఇది టోర్నీలో అధికారిక మ్యాచ్ కాబట్టి, గోల్డెన్ బూట్ రేసులో ఉన్న ఆటగాళ్లకు ఇది మంచి అవకాశం. ఈసారి ఈ మ్యాచ్ ప్రభావం బూట్ రేస్?పై ఉంటుంది. ఫ్రాన్ ప్లేయర్ కిలియన్ ఎంబాపే ప్రస్తుతం ఈ లిస్ట్?లో (8 గోల్స్, 3 అసిస్ట్స్) రెండో స్థానంలో ఉన్నాడు. అతడితోపాటు అదే జట్టుకు చెందిన ఒసమానే డెంబిలి (6గోల్స్), ఇంగ్లాండ్ ఆటగాళ్లు బెల్లింగ్?హామ్ (6), హ్యారీ కేన్ (6) కూడా టాప్? 5లో ఉన్నారు. అగ్రస్థానంలో అర్జెంటీనా ఆటగాడు మెస్సి (8 గోల్స్, 4 అసిస్ట్స్?) ఉన్నాడు. ఒకవేళ బ్రాంజ్ ఫైనల్?లో ఎంబాపే గోల్ సాధించి, ఫైనల్?లో మెస్సి గోల్ కొట్టకపోతే గోల్డెన్ బూట్ ఫ్రాన్స్ ఆటగాడికి దక్కుతుంది. అలాగే టాప్ 5లో ఉన్న ఐదుగురు ప్లేయర్లు ఇంకా ఒక మ్యాచ్ ఆడనుండడంతో గోల్డెన్ బూట్? ఎవరు గెలుచుకుంటారో అనే దానిపై ఆసక్తి నెలకొంది. టోర్నమెంట్?లో మూడో స్థానం కోసం మ్యాచ్ జులై 19న జరగనుంది. ఈ మ్యాచ్?లో ఫ్రాన్స్- ఇంగ్లాండ్ పోటీ పడనున్నాయి. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత 2.30 గంటలకు ప్రారంభం కానుంది. ఈ పోటీ ఫ్లోరిడాలోని మియామి స్టేడియంలో ఉంటుంది. భారత్?లో జీ5, డీడీ స్పోర్ట్స్?కు సంబంధించిన వెబ్?సైట్లలో లైవ్ స్ట్రీమింగ్ చూడవచ్చు.

## వన్డేలకు రోహిత్ శర్మ గుడ్ బై చెప్పనున్నాడా?

ఇంగ్లాండ్‌తో జరిగే మూడో వన్డేనే రోహిత్‌కు చివరిది కానుందా!

యశస్వి జైస్వాల్‌కు అవకాశాలు ఇవ్వాలని బీసీసీఐ ప్లాన్

రోహిత్ లేకుండా వరల్డ్ కప్ అంటే ఫ్యాన్స్‌కు పెద్ద షాక్




భారత క్రికెట్ ప్రపంచంలో ఇప్పుడు ఒక వార్త విపరీతంగా వైరల్ అవుతూ ఫ్యాన్స్‌లో టెన్షన్ పెంచుతోంది. టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్, ఓపెనింగ్ హిట్టర్ రోహిత్ శర్మ కెరీర్‌కు సంబంధించి ఒక ఊహించని టాక్ జాతీయ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇప్పటికే టెస్టులు, టీ20 ఫార్మాట్లకు దూరమైన హిట్ మ్యాన్ భవిష్యత్తు గురించి క్రికెట్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఇంగ్లాండ్ పర్యటన కోసం జట్టును ప్రకటించినప్పటి నుంచే అతని కెరీర్‌పై రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే ఇప్పుడు ఏకంగా వన్డే ఫార్మాట్ నుంచి కూడా అతను తప్పుకునే సమయం దగ్గరపడిందని వస్తున్న వార్తలు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. అసలు ఈ వార్తల వెనుక ఉన్న అసలు వివరాల్లోకి వెళితే!

### లార్డ్స్ మ్యాచ్‌తోనే వన్డేలకు ఎండ్ కార్డ్

ఇంగ్లాండ్‌తో లార్డ్స్ మైదానంలో ఆదివారం మూడో వన్డే మ్యాచ్ జరగనుంది. అయితే రోహిత్ శర్మకు అంతర్జాతీయ క్రికెట్‌లోనే ఇదే చివరి మ్యాచ్ అయ్యే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఈ సిరీస్ తర్వాత అతన్ని వన్డేల్లో కొనసాగించే ఉద్దేశం సెలెక్టర్లకు లేనట్లు టాక్ బలంగా వినిపిస్తోంది. గురువారం జరిగిన రెండో వన్డేలో రోహిత్ 47 బంతుల్లో 26 పరుగులు మాత్రమే చేశాడు. బర్మింగ్‌హామ్‌లో జరిగిన తొలి వన్డేలోనూ కేవలం 11 పరుగులే చేశాడు. గత 8 వన్డే ఇన్నింగ్స్‌లలో రోహిత్ కేవలం 241 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో అతని యావరేజ్ 30.1 గా ఉంటే, స్ట్రైక్ రేట్ 88.6 గా ఉంది. ఈ వరుస వైఫల్యాల వలన సెలెక్టర్ల ఆలోచన మారినట్లు తెలుస్తోంది.

### వరల్డ్ కప్ ప్లానింగ్స్‌లో యశస్వికి ఛాన్స్

చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రస్తుతం టీమ్‌తో పాటే ఇంగ్లాండ్ కార్డిఫ్‌లో ఉండి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్ కోసం బీసీసీఐ ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికలు రచిస్తోంది. ఆ మెగా టోర్నీ సమయానికి రోహిత్ శర్మకు 39 ఏళ్లు వస్తాయి కాబట్టి భవిష్యత్తు జట్టును సిద్ధం చేయాలని చూస్తున్నారు. ముఖ్యంగా 3 ఇన్నింగ్స్‌లలో 2 సెంచరీలు కొట్టి సూపర్ ఫామ్‌లో ఉన్న యశస్వి జైస్వాల్‌కు ఇంకాస్త ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని సెలెక్షన్ కమిటీ భావిస్తోంది. జైస్వాల్‌కు కనీసం 20 వన్డేల పాటు ఛాన్స్ ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. సెప్టెంబర్ నెలలో వెస్టిండీస్‌తో జరిగే హోమ్ సిరీస్ నుంచే దీన్ని అమలు చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.

### రోహిత్ విషయంలో కోచ్, సెలెక్టర్ల నిర్ణయం

ఈ విషయంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, అజిత్ అగార్కర్ ఇద్దరూ ఒకే మాట మీద ఉన్నట్లు టాక్ వస్తోంది. విరాట్ కోహ్లీ ఫామ్, ఫిట్‌నెస్ అద్భుతంగా ఉండటంతో అతని స్థానానికి ఎలాంటి ఢోకా లేదు, కానీ రోహిత్ విషయంలో మాత్రం సెలెక్టర్లు ఫ్యూచర్ వైపు చూస్తున్నారు. అయితే రిటైర్మెంట్ ప్రకటించమని ఎవరూ రోహిత్‌కు నేరుగా చెప్పలేరని, ఆ నిర్ణయం అతనికే వదిలేశామని బీసీసీఐ అధికారి ఒకరు మీడియాకు చెప్పారు. ఇంగ్లాండ్‌లో జరిగిన 5 టెస్టుల సిరీస్‌లో 2 మ్యాచ్‌ల తర్వాతే రోహిత్ తప్పుకోవాలని అప్పట్లో సెలెక్టర్లు ఆశించినా, రోహిత్ మాత్రం సిరీస్ మొత్తం ఆడతానని స్పష్టం చేశాడు. వన్డేల విషయంలోనూ ఇప్పుడు తుది నిర్ణయం రోహిత్ చేతుల్లోనే ఉంది.

### హిట్ మ్యాన్ లేని వరల్డ్ కప్

భారత జట్టుకు రెండు ఐసీసీ ట్రోఫీలను అందించిన రోహిత్ శర్మ లాంటి దిగ్గజ ఆటగాడి కెరీర్ ఇలా ముగిసిపోవడం క్రికెట్ లవర్స్ తట్టుకోలేరు. ఎన్నో ఏళ్లుగా ఓపెనర్‌గా బరిలోకి దిగి ప్రత్యర్థి బౌలర్లను వణికించిన హిట్ మ్యాన్ లేకుండా టీమ్‌ఇండియాను ఊహించుకోవడం చాలా కష్టం. ముఖ్యంగా 2027 వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ ఆడటం లేదనే వార్త అభిమానులకు నిజంగా చాలా పెద్ద షాక్ అనే చెప్పాలి. జట్టులో ఎంతో మంది యువ ఆటగాళ్లు వస్తున్నా, రోహిత్ శర్మ ఇచ్చే పవర్‌ఫుల్ స్టార్ట్, అతని కెప్టెన్సీ అనుభవాన్ని భర్తీ చేయడం ఎవరి తరం కాదు. ఫ్యాన్స్ అంతా రోహిత్ తన భవిష్యత్తుపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో అని ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

## రెండో వన్డేలో భారత్?పై గెలిచిన ఇంగ్లాండ్ సిరీస్ సమం

రెండో వన్డేలో ఓడిపోయిన టీమ్‌ఇండియా

రాణించిన జో రూట్– 1–1తో సమమైన సిరీస్



కార్డిఫ్ వేదికగా భారత్?తో జరిగిన రెండో వన్డేలో ఇంగ్లాండ్ 4 వికెట్ల తేడాతో గెలిచింది. భారత్ నిర్దేశించిన 234 పరుగుల టార్గెట్?ను ఆతిథ్య ఇంగ్లాండ్ 44.1 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇంగ్లాండ్ బ్యాటర్లలో జో రూట్ (99 పరుగులు నాటౌట్) రాణించాడు. టీమ్‌ఇండియా బౌలర్లలో గుర్నూర్ బ్రార్ 2, బుమ్రా, ప్రసిద్ధ్, దూబె, అక్షర్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. తాజా విజయంతో మూడు వన్డేల సిరీస్ 1-1తో సమం అయ్యింది. ఇరుజట్ల మధ్య మూడో వన్డే జులై 19న లార్డ్స్ వేదికగా జరగనుంది. అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 44 ఓవర్లలోనే 233 పరుగులకు ఆలౌటైంది. శ్రేయస్ అయ్యర్ (66 పరుగులు), విరాట్ కోహ్లీ (65 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. కెప్టెన్ శుభ్?మన్ గిల్ (31 పరుగులు), రోహిత్ శర్మ (26 పరుగులు) చేశారు. చివర్లో జస్ప్రీత్ బుమ్రా (20 పరుగులు నాటౌట్ 3 ఫోర్లు, 1 సిక్స్?) మెరుపులు మెరిపించాడు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. ఇషాన్ కిషన్ (1), వాషింగ్టన్ సుందర్ (2), అక్షర్ పటేల్ (1), శివమ్ దూబె (0), గుర్నూర్ బ్రార్ (7), ప్రసిద్ధ్ కృష్ణ (0) ఫెయిల్ అయ్యారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్ చెరో 3, సాదిక్ మహ్మద్ 2, శామ్ కరన్, విల్ జాక్స్ తలో 1 వికెట్ పడగొట్టారు.

### 233 పరుగులకే ఆలౌటైన టీమ్?ఇండియా

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్ తొలి మ్యాచ్‌లో ఇండియా గెలుపొందగా, రెండో వన్డేలో మాత్రం అనూహ్యంగా పరాజయం పాలైంది. ఇండియా కాలమానం ప్రకారం గురువారం అర్ధరాత్రి అనంతరం ముగిసిన మ్యాచ్‌లో టీమ్ ఇండియా 4 వికెట్ల తేడాతో ఓడి అభిమానులను షాక్?కు గురి చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా ఇన్నింగ్స్‌ను చక్కగా ఆరంభించి, ఒక దశలో అలవోకగా 300 స్కోరు చేసే స్టేజ్?లో కనిపించింది. 30 ఓవర్ల వరకు పూర్తి ఆధిపత్యం సాధించిన భారత్ జట్టు ఆ తర్వాత మాత్రం తన దూకుడును కొనసాగించలేకపోయింది. ఫామ్‌లేక నానా తంటాలు పడుతున్న రోహిత్ (26; 47 బంతుల్లో 1x4, 1x6) అవతలి ఎండ్‌లో అంత సౌకర్యంగా కనిపించలేదు. కెప్టెన్ శుభ్‌మన్ (31; 30 బంతుల్లో 6x4) మాత్రం ఫర్వాలేదనిపించాడు. కానీ జోరుమీదున్న గిల్‌ను అట్కిన్సన్ ఔట్ చేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో మూడో స్థానంలో వచ్చిన కోహ్లీ నిలకడైన ఆట తీరుతో జట్టును మెరుగైన స్థితిలో నిలిచేలా చేశాడు. విరాట్ కోహ్లీ మంచి డ్రైవ్ షాట్లు ఆడుతూ బౌండరీలు కొడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. రోహిత్ అట్కిన్సన్ బౌలింగ్‌లో ఒక సిక్సర్ కొట్టినప్పటికీ, ఆ తర్వాత అతని జోరు తగ్గింది. అంతేకాకుండా స్పిన్నర్ జాక్స్ బౌలింగ్‌లో రోహిత్ స్వీప్ చేయబోయి చివరకు వికెట్ కీపర్‌కు దొరికిపోవడంతో మొత్తం 104 పరుగుల వద్ద టీమ్?ఇండియా తన రెండో వికెట్?ను కోల్పోవాల్సి వచ్చింది. కాసేపటికే ఇషాన్ (1) కూడా ఔటైపోయినా సరే కోహ్లీకి శ్రేయస్ జతకలవడంతో భారత్‌కు ఇబ్బంది లేకపోయింది. ఇద్దరూ నిలకడగా ఆడుతూ జట్టును స్ట్రాంగ్? చేశారు. కోహ్లీ సరిగ్గా 50 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. శ్రేయస్ సైతం అర్ధసెంచరీకి దగ్గర్లోకి రాగా, 31 ఓవర్లకు భారత్ 177/3తో 300 స్కోరును టార్గెట్ చేసింది. అయితే ఆ తర్వాత ఓవర్లో ఆర్చర్ కోహ్లీని ఔట్ చేయడంతో ఆట సరికొత్త మలుపు తిరిగింది. ఇక ఆ తర్వాత వికెట్లు ఒక్కొక్కటి పడుతూ వచ్చాయి. దాంతో 6 ఓవర్లు ఉండగానే ఈ ఇన్నింగ్స్‌కు తెరపడింది. మొదటగా జోఫ్రా ఆర్చర్ (3/47), గస్ అట్కిన్సన్ (3/50), సకిబ్ మహమూద్ (3/52)ల ధాటికి భారత్ 44 ఓవర్లలో 233 పరుగులకే టీమ్ మొత్తం ఆలౌటైంది.

### ఇంగ్లాండ్?ను గెలిపించిన జోరూట్?

స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ మొదట్లోనే పీకల్లోతు కష్టాల్లో పడింది. ఓపెనర్లు బెన్ డకెట్ (0), జాకబ్ బెతెల్ (4) ఆరంభంలోనే ఔటైపోవడం, కెప్టెన్ బ్రూక్ (16) కూడా ఎక్కువసేపు నిలవకపోవడంతో ఇంగ్లాండ్ 53/3తో కష్టాల్లో పడింది. అయితే తొలి వన్డేలో మాదిరిగానే జో రూట్ ఆత్మవిశ్వాసంతో నిలవడంతో ఇంగ్లాండ్ విన్నింగ్?కు దారులు తెరుచుకున్నాయి. జో రూట్ (99 నాటౌట్; 133 బంతుల్లో 9x4) సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. సామ్ కరన్ (26), జోస్ బట్లర్ (17), విల్ జాక్స్ (30), గస్ అట్కిన్సన్ (23 నాటౌట్)ల సహకారంతో రూట్ తన జట్టును గెలిపించాడు.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815